


**బిజెపి,బిఆర్ఎస్ మద్దతు పలకాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 11 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# తేమ, తాలు, తరుగు,చెత్త ఉండొద్దు

నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీస్



**ప్రజాపక్షం/నల్లగొండ** : విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎస్ఎల్ బిసి కాలనీ తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌కు షోకాజ్ నోటీస్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జారీ చేశారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బిసి కాలనీలో రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణుగోపాల్ పాఠశాల సమయంలో భోజనం కోసం బయటకు వెళ్లడం జరిగింది. అయితే నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వసతి గృహం ఆవరణ లోనే భోజనం చేయాలని నియమం ఉన్నప్పటికీ, ఆయన దానిని ఉల్లంఘించారు. దీంతోపాటు, పాఠశాల భవనం,ఆవరణ అపరిశుభ్రమైన స్థితిలో, సరైన నిర్వహణ లేని పరిస్థితులలో ఉండటంతో పాటు, ప్రధాన పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రిన్సిపాల్ విఫలమైనట్లు కలెక్టర్ గుర్తించారు. అంతేకాకుండా కొందరు ఉపాధ్యాయులు సైతం పాఠశాల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు కలెక్టర్ గుర్తించారు.పై లోపాలన్నీ ప్రిన్సిపాల్ విధులలో తీవ్రమైన అలసత్వాన్ని,పర్యవేక్షణ లోపాన్ని ,క్రమశిక్షణారాహిత్యాన్ని సూచిస్తున్నాయని,ఇది ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఒక రెసిడెన్షియల్ సంస్థకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేశారు. షో కాజ్ నోటీస్‌కు ముదురోజులలో సరైన వివరణ ఇవ్వాలని లేదం టే క్రమ శిక్షణా చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.

**రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలి**

ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరా రు. శుక్రవారం ఆమె నకిరేకల్ మండలం తాటికల్, మండలం అర్జాలబావిలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ తాలు ,తరుగు,చెత్త, చెదా రం వంటివి లేకుండా పూర్తి నాణ్యతతో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వరికి క్విం టాల్‌కు రూ.2389ల మద్దతు ధర ప్రకటించిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు తీసుకొచ్చిన పరిశీలించి తూర్పార బట్టి, తేమ ,తాలు లేకుండా చూసుకోవాలని, నాణ్యతతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. జిల్లా సహకార అధికారి పత్యానాయక్, ఆర్‌డిఓ వై .అశోక్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం ఉన్నారు.



## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంట గతంలో కంటే ఎక్కువగా సాగవుతుండడంతో దిగుబడి మరింత అధికంగా వచ్చే అవకాశం ఉందని కావునా మిల్లర్లు రైతులకు ఎలాంటి ఆటంకాలు పెట్టకుండా ధాన్యాన్ని వెంటవెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయాధికారులు సైతం కొనుగోళ్లను పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణచౌదరి తదితరులు ఉన్నారు

## ఆధునిక సాంకేతిక బార్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కోర్టు నుంచి మున్సిబ్ కోర్టు ల వరకు ఆధునిక సాంకేతిక కలిగిన బార్ అసోసియేషన్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని హైకోర్టు సీనియర్ న్యాయవాది వీరోజ్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం జిల్లాలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రెండు సంవత్సరాల కోసం ఎన్నుకోబడ్డ బార్ కౌన్సిల్ మెంబర్లు ఎలాంటి సహేతుకమైన కారణం లేకుండానే ఎనిమిది సంవత్సరాలు కాలయాపన చేయడంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా వైఫల్యం ఉందన్నారు, అలాగే ఎన్నికల నిర్వహణకు హైకోర్టు, సుప్రీంకోర్టు లో పిటిషన్లు వేసిన తర్వాత సుప్రీం కోర్టు జోక్యం తో బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించుటకు తప్పని పరిస్థితి ఏర్పడింది అన్నారు, అలాగే న్యాయవాదులపై దాడులు, హత్యలు నిరంతరంగా జరుగుతున్న న్యాయవాదుల రక్షణ చట్టం కోసం బార్ కౌన్సిల్ ఎలాంటి ప్రయత్నం చేయలేదని కానీ, న్యాయవాదులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం వెంటనే స్పందించే తీరును ఖండించారు. బార్ కౌన్సిల్ నిధులు విషయంలో జవాబుదారీ తనం లోపించిందని యువ న్యాయవాదులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం శిక్షణా తరగతులు నిర్వహించాలని కోరా రు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వచ్చిన వారినే ఎన్నుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధత కలిగిన బార్ కౌన్సిల్ మెంబర్ లను ఎంపిక చేయాలని కోరారు.

# మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?

కేసారంలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి మండలం కేసారం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం పెడుతున్నారా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు గణితంలో తప్పు లేకుండా గుణింతాలు చెప్పడంతో విద్యార్థులను అభినందించారు. అనంతరం కేసారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని, ఎన్ని నిర్మాణాల్లో ఉన్నాయని అవి ఏ దశలల్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల కు అందరూ కూడా ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, డబ్బు లు తమ ఎకౌంట్‌లో ఎప్పటికప్పుడు వెంటనే పడుతున్నాయని తెలిపారు.

**యథావిధిగా ప్రజావాణి : కలెక్టర్**

**ప్రజాపక్షం/యాదాద్రి** : వివిధ సమస్యల పై ప్రజల ఆర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గ మనించి, వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.



# బిసి రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆటంకం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశ్యంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం అసెంబ్లీలో చర్చ నిర్వహించి అన్ని పార్టీల మద్దతులో బిల్లును ఆమోదించి రాష్ట్రపతి, గవర్నర్‌కు పంపించిందన్నారు. రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, మంగారెడ్డి, గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి పాల్గొన్నారు.

# బిసి వ్యతిరేకుల దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్న రిజర్వేషన్ల వ్యతిరేకుల దిష్టిబొమ్మను శుక్రవారం పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుంటే ఓర్వలేని కొంతమంది అగ్రకుల నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. బీసీలు ఐక్యంగా రిజ్వేషన్లను సాధించుకోవాలన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులను గ్రామాల్లో తిరగనీయమని తగిన బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో యర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, జానపాటి రవి, భూపతి నరేష్‌గౌడ్, సత్యనారాయణ, సత్యచంద్ర, బాలయ్య, శ్రీనివాస్, రాంబాబు, బంటు సైదులు, బాషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల పరిధిలోని రాపాక (డి) గ్రామంలో మార్లేని సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి పెద్ద కుమారుడు నరేష్ మిత్రులు 2014/15 ఎస్‌ఎస్‌సి బ్యాచ్ తరపున రూ.11,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి మహేష్, మొల్కపురి నరేష్, మార్లేని శ్రావణ్, శీలం సంపత్, గొలుసుల సతీష్, చిప్పలపల్లి రవివర్మ, గొలుసుల వినోద్, చిప్పలపల్లి యాదగిరి, ముక్కామల కొమర మల్లు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు రెడ్డీస్ ఫౌండేషన్ చేయూత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** స్వయం ఉపాధి కల్పన కొరకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మండల పరిధిలోని వికలాంగులకు సహాయం చేసి జీవితంలో స్థిర పడడానికి చేయూతను అందించడం కొరకు మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో వారు తీసుకున్న యూనిట్లపై అవగాహన కల్పించారు. దివ్యాంగులు ఎవరిపై ఆధార పడకుండా స్వయంగ తమ వ్యాపారాలను తామే చేసుకునే విధంగా చేయూతనిస్తున్నట్లు ఫౌండేషన్ వారు పేర్కొన్నారు. ఒక్కొక్క అభ్యర్థికి కుట్టు మిషన్లు, పిండి మిల్లులు తదితర యూనిట్లను అందించామని పేర్కొన్నారు. దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిషరీ అయిన 14 మంది అభ్యర్థులకు యూనిట్ గ్రాంట్ పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్. శ్రీనివాస్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ టెరిటరీ హెడ్ సాయితేజ, దేవరకొండ క్లస్టర్ కో ఆర్డినేటర్ వినయ్‌కుమార్, నల్గొండ క్లస్టర్ కో ఆర్డినేటర్ మణికంఠ, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహూ అలైహివసల్లంను అవమానపరిచే, కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎస్పీ రాజశేఖర్‌రాజుకు శుక్రవారం జమైతే ఉలేమాయే హింద్ మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాసింగ్ వ్యాఖ్యలు వల్ల ముస్లింల మనోభావాన్ని, మనస్సులను గాయపరిచిందని అన్నారు. గతంలో రాజాసింగ్ ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయగా జైలుకు కూడా వెళ్లారని అన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మౌలాన మొహమ్మద్ మగ్దూం, నియోజకవర్గ అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మౌలానా మహమ్మద్ జావెద్, ముఫ్తీ మొహమ్మద్ నజ్ముద్దీన్, ఇస్హాక్‌సలీం, రఫీయుద్దీన్, అష్రఫ్, మోయిజ్, ఇలియాస్ ఖాన్, మహమూద్‌అలీ, మస్జిద్ కమిటీ సభ్యులు మతిన్, మహబూబ్‌అలీ, బాబా, అహ్మద్ చావుష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో చట్టం చేయాలి



**ప్రజాపక్షం/వలిగొండ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్ర దాగి ఉందని వెంటనే పార్లమెంట్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండలో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో, విద్యాసంస్థలు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బిఎస్పీ, టిడిపి పార్టీలు మద్దతుగా పాల్గొన్నారు. 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బిఎస్‌పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మండల నాయకులు చెరుకు శివయ్య, సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దాన య్య, రామచందర్, భిక్షపతి, మాల మహానాడు సంఘం జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు సామాజిక బాధ్యత



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** సామాజిక బాధ్యతగా సమాచార హక్కు ద్వారా ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రతి పౌరుడు సమాచారం పొందవచ్చని నెమ్మికల్ ప్రిన్సిపల్ మారం హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని కళాశాలలో విద్యార్థులకు సహ చట్టంపై అవగాహన కార్యక్రమం ద్వారా వారికి అవగాహన కల్పించారు. సమాచారం తెలుసుకునే అవకాశాన్ని 2005లో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. అందుకు అనుగుణంగా పౌరులు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నుంచి తగిన సమాచారం తీసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఎక్కడైనా కార్యాలయాల్లో అవకతవకలు జరిగినప్పుడు అట్టి సమాచారాన్ని తీసుకునేందుకు ప్రతి పౌరునికి హక్కు ఉందని తెలిపారు. సామాజికంగా సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే అంశాలను మాత్రమే సమాచార హక్కు ద్వారా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కొంత మంది వ్యక్తులు వ్యక్తిగత అవసరాల కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు హక్కులతో పాటు సామాజిక బాధ్యతలు, విధులు తగు విధముగా నిర్వర్తించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అశోక్, గునగంటి వెంకటేశ్వర్లు, దశరథ, బల్లెం లక్ష్మ య్య, నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశతో ఓటు వేస్తే గోస మిగిలింది

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఆశతో ఓటు వేస్తే హామీలు నెరవేరక ప్రజలకు గోస మిగిలిందని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి 22 నెలలు గడుస్తున్నా ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చక బాకీ పడ్డ హామీలను దబ్బుల రూపంలో ఉన్న మొత్తాన్ని వివరిస్తూ కార్డులను ముద్రించి గురువారం పిల్లాయిపల్లిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు పంపిణీ చేశారు. అమూల్యమైన ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట మల్లారెడ్డి, పుష్పలత వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, టౌన్ నరసింహపాల్గొన్నారు.

# సుపరిపాలనకు ఆర్టీఐ చట్టం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సుపరిపాలనను ప్రోత్సహించడానికి ఆర్టీఐ చట్టం ఉపయోగపడుతుందని ఎంపీడీవో శేషగిరి శర్మ అన్నారు. ఆర్టీఐ చట్టం ఏర్పడి 20 సంవత్సరాలైన సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజుల్లో సమాచారం అందించాలన్నారు. తెలుగు బాషలో ఒక పేపర్‌పై పది రూపాయల స్టాంప్ అతికించి వారు కోరిన సమాచారాన్ని రాసి సంబంధిత అధికారికి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి పంపించాలన్నారు. సంబంధిత అధికారి 30రోజుల్లో సమాధానం సమర్పించాల్సి ఉంటుందని, అధికారి అందించిన సమాచారం సంతృప్తికరంగా లేకున్నా, తప్పుదారి పట్టించేదిగా ఉన్నా, అసత్యమని భావిస్తే మొదటి అప్పీలు అధికారికి దాఖలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని కొత్తగూడెం అంగన్‌వాడి కేంద్రం1లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్. రాధిక మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు 0 నుంచి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లల గృహ సందర్శన చేయాలని, గర్భిణీల గృహ సందర్శన చేసి వారి ఇంట్లో ఉన్న పురుషులకు, గర్భిణీలకు ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలో వివరించాలని అన్నారు. అదేవిధంగా పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొత్తగూడెం పల్లె దవాఖాన ఎంఎల్‌హెచ్‌పి శిరీష, అంగన్‌వాడి టీచర్లు పూలమ్మ, పద్మ,సోని, ఆయా యలమంద, ఆశాలు పద్మ, సునీత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# జనరల్ నర్సింగ్, మిడ్ వైఫరీ కోర్సుకు ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్రములోని ప్రభుత్వ, ప్రైవేట్ జిఎన్ఎం (జనరల్ నర్సింగ్ మిడ్ వైఫరీ) శిక్షణ సంస్థలలో 2025/26 విద్యా సంవత్సరానికి గాను 3 సంవత్సరాల కోర్సు ప్రవేశమునకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సంబంధిత ప్రిన్సిపాల్స్, డిఎంహెచ్‌ఓ కార్యాలయం నందు సంప్రదించాలని, పూర్తి వివరాలకు http://dme.telangana.gov.in లో పొందపర్చబడిందని వివరించారు.



## వాహన అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఉపయోగించవద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటార్ ట్రాన్స్‌పోర్ట్ చట్టరిత్యా విరుద్ధమని సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. జిల్లా ఎస్‌పి నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తొలగించినట్లు ఆయన తెలిపారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిని నిర్మూలించడంలో భాగంగా శుక్రవారం సూర్యాపేట పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా జిల్లా కేంద్రంలో గుర్తించిన కార్లకు బ్లాక్‌ఫిల్మ్‌ని తీసివేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న కండక్టర్



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ, ఖమ్మం రూట్‌లో శుక్రవారం ఓమహిళ ప్రయాణికురాలు లక్షరుపాయల విలువ గల ఐఫోన్, మరొక ఆండ్రాయిడ్ ఫోను, నగదు బ్యాగును మరచిపోయి కొండపల్లి స్టేషన్‌లో దిగిపోయింది. గమనించిన కండక్టర్ ఎం.ప్రవీణ్‌కుమార్ బ్యాగును డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావుకు అందించాడు. సమగ్ర విచారణ జరిపిన మేనేజర్ బాదిత మహిళకు అందించారు. నిజాయితీని చాటుకున్న కండక్టర్‌ను మహిళ అభినందించారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సమాచా ర హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12 న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్,డాక్టర్ ఏ ఏ.ఖాన్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వద్ద సమాచార హక్కు పరిరక్షణ చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం కోసం తెచ్చిన సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో యాదగిరిగౌడ్, షరీఫ్, కన్నెకంటి చారి, నరహరి, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## దొడ్డా సురేష్ మృతి పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/కోదాడ:** దొడ్డా సురేష్ మృతి బి.ఆర్.ఎస్ పార్టీకి తీరని లోటని కోదాడ మాజీ ఎమ్మెల్యే, కోదాడ నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం చిలుకూరు మండల కేంద్రంలో గుండె పోటుతో మృతి చెందిన దొడ్డ సురేష్ మృతదేహంపై పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళ్లర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పాడేపట్టి తనకు గల ప్రేమను చాటారు. వీరితో పాటు నియోజవర్గ నాయకులు సుంకరి అజయ్‌కుమార్, ఏలూరి వెంకటేశ్వరావు, అక్కినపల్లి జానకిరామాచారి, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, మాజీ సర్పంచ్ గడిపూడి శ్రీకాంత్, మాజీ జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎస్‌కె జానిమియా, పిఏసీఎస్ చైర్మన్ అసగాని జానార్ధన్, కస్తూరి నర్సయ్య, కోదాడ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె నయీం, శెట్టి సురేష్‌నాయుడు, ముత్తవరపు రమేష్,నాగయ్య, అన్నపూర్ణ పాల్గొన్నారు.



**నివాళ్లర్పించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి**

గుండెపోటుతో మృతి చెందిన చిలుకూరు మాజీ ప్రజాపతి దొడ్డ సురేష్‌కు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఘనంగా నివాళ్లర్పించి కుటుంబ సభ్యుకుల తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

**సురేష్ మృతి బాధాకరం.... జూలూరి గౌరీశంకర్**

ఎంతో రాజకీయ భవిష్యత్ ఉన్న దొడ్డ సురేష్ ఆకాల మృతి ఎంతో బాధాకరమని తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్ అన్నారు. శుక్రవారం చిలుకూరు మండల కేంద్రంలో సరేష్ మృతదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళ్లార్పించారు. వీరితో పాటు పలువురు కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## మనసు మంచిగా ఉన్నప్పుడే ఆరోగ్యం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మనసు మంచిగా ఉన్నప్పుడే మానసికంగా ఆరోగ్యంతో దృఢంగా ఉంటామని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్య శ్రేయస్సు అవగాహన వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎన్జీ కళాశాల లో లయన్స్ క్లబ్ లు, వాకర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మనం మన శరీర ఆరోగ్యం కోసం వ్యాయామం చేస్తాము మంచి ఆహారం తింటాము అదేవిధంగా మన మనసుకు కూడా ఆరోగ్యంగా ఉండడానికి మనసు బాధను ఒత్తిడిని ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు. నిద్ర, వ్యాయామము, మంచి ఆహారము మనసుకు నచ్చిన పనులు చేయడము ఇవన్నీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ మెగా ర్యాలీలో



డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు,డాక్టర్ హరినాథ్ వాకర్స్,అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్రావు. ఉప గవర్నర్ లయన్ కె వి ప్రసాద్ .జిల్లా రెండవ ఉప గవర్నర్ సతీష్ కుమార్ కోడె. జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ బాచుపల్లి రవీంద్రరావు,నిమ్మల పిచ్చయ్య,అశోక్ ఎర్రమాద,ఆనందపు ఆదినారాయణ,ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి,ఏదుల అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడితోనే అనారోగ్య సమస్యలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మానసిక ఒత్తిడితోనే అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు గురికావద్దన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామం, యోగ, మెడిటేషన్ వంటివి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్వహించే కాల్‌సెంటర్ ద్వారా నిపుణులైన వైద్యులచే కౌన్సిలింగ్ పొంది సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ బిచ్చు నాయక్, డాక్టర్ సౌజన్య, నర్సులు సునీత, మాధవి, చొక్కయ్య, అనూష, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





## అరుణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి తుర్కపల్లి మండల అధ్యక్షులు మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి, కోయ, గోండుల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుల మైపతి అరుణ్ యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాషలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్‌పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో బిసి వర్గాలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సక్రమ మార్గంలో చేయకుండా మోసం చేసిందని బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ వర్గాలను మోసం చేసే నాటకంలో భాగంగా జిఓ 9 తెచ్చి ఎన్నికల నోటిఫికేషన్ విత్‌డ్రా చేయించాలనే ప్రయత్నం చేయలేదన్నారు. పైగా ప్రతిపక్ష పార్టీలను బదనామ్ చేసి పబ్బం గడుపుతుందని మండిపడ్డారు. జిఓ 9 వల్ల రిజర్వేషన్ సాధ్యంకాదని, పార్లమెంట్‌లో 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా ప్రజలను ఎన్ని రోజులు మభ్యపెడుతారని అసెంబ్లీలో బిల్లుపై చర్చ సందర్భంగా కెటిఆర్ స్పష్టంగా నిలదీసినట్లు గుర్తు చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ పేరుతో బిసి వర్గాలను మోసం చేసిందన్నారు. ఇలాంటి పార్టీని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

## శరీరదానంతో మృత్యుంజయుడు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఒక వ్యక్తి మరణానంతరం తన పార్థివదేహాన్ని సదాశయంతో దానం చేయడం వలన శారీరకంగా మరణించిన సామాజికంగా మృత్యుంజయుడేనని సూర్యాపేట స్పందన అవయవదాన సంస్థ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కస్తూరి బజార్‌లో నివాసం ఉంటున్న నీలా రాజయ్య (74) వయోభారంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల సమాచారంతో రంగారెడ్డి జిల్లా దుండిగల్ అరుంధతి వైద్య కళాశాలకు పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధనా నిమిత్తం అందజేసినట్లు వివరించారు. మృతుని శరీర దానమునకు అంగీకరించిన కుటుంబ సభ్యులను వారు అభినందించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గుండా రమేష్, మిట్టకోల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుషం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడి అమానుషమని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, యాతాకుల రాజన్న మాదిగలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి దీని వెనుకున్న శక్తులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటనకు నిరసనగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జాతీయస్థాయిలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించారన్నారు. అందులో భాగంగా ఈనెల 13న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన, 17న తహశీల్దార్ కార్యాలయాల ముందు, 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు చింతలపాటి చిన్నశ్రీరాములు మాదిగ, చింత సతీష్ మాదిగ, ఇంజమూరి మల్లయ్య మాదిగ, ఎడవెల్లి చంద్రయ్య మాదిగ, మారపంగు రామాంజి, చెరుకుపల్లి సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన గంగాపురం ఉత్తరమ్మ కుటుంబానికి శుక్రవారం ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య మార్గదర్శకంలో కృష్ణారెడ్డి ఆదేశానుసారం ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ రూ.5000 ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల సినియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొండూరు మండలంలోని నాంచారిపేటలో పైళ్ళ సుధాకర్ రెడ్డి వ్యవసాయ బావి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందినట్లు, ఆవు విలువ సుమారు రూ.లక్ష విలువ ఉంటుందని, రూ.లక్ష ఆవు చనిపోవడంతో సుధాకర్ రెడ్డి కన్నీరు పర్యంతం అయ్యారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి** : తెలంగాణ రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారామయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తుంగతుర్తి మండల శాఖ కార్యవర్గం 20252028నకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రిటైర్డ్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని విమర్శించారు.

## ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారు

**ప్రజాపక్షం/డిండి;** రేవంత్ 42 శాతం బిసి రిజర్వేషన్ల డ్రామాను ప్రజలు గమనించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిసి సమాజం గుణపాఠం చెప్పాలని, ప్రజలు కాంగ్రెస్ మాయలో పడొద్దని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానకంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీల లాగే, కాంగ్రెస్ 42 శాతం బిసి రిజర్వేషన్ల డ్రామాలు చేసిందని అన్నారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బిసి రిజర్వేషన్ల కోసం పాటు పడిందా అని ఒక సారి గుర్తు చేసుకోవాలని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు. ఎన్నోసార్లు ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి బిసి రిజర్వేషన్లపై ప్రధానితో మాట్లాడకపోవడం కాంగ్రెస్ పార్టీకి బిసిలపై ఉన్న చిత్తశుద్ధి అర్థమైతుందని అన్నారు.

## ఆరోగ్యవంతమైన మొక్కలకు పిచికారి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** వేడి, తేమ,వర్షాకాల అనుకూల వాతావరణ పరిస్థితులలో మిగతా ప్రాంతాల లోని పత్తి పంటలో ఆకుమాడు తెగులు, ఎండు తెగులు సోకే అవకాశం ఉంటుందని ఎఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ ఎన్.లింగయ్య, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.చంద్రశేఖర్‌లు తెలిపారు.మర్రిగూడ మండలంలోని కొండూరు ఎర్ర గొండపల్లి, తిరుగండ్లపల్లి గ్రామాలలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో కెవికె కంపాసాగర్ నుండి శాస్త్రవేత్తలు పత్తి,వరి పంటలను సందర్శించారు. పంట తెగులుపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాలు కురవడం ఆగిన తర్వాత పత్తి చేలలో వరి పంటలలో తెగులు వచ్చె అవకాశం ఉన్నందున వెంటనే రైతులు స్పందించి శిలీంధ్రనాశిని మందులను సూచించిన మోతాదులో పిచికారి చేసుకోవాల అని తెలియజేశారు.ఈ తెగుళ్లు వేడి, తేమ,వర్షాకాల పరిస్థితులలో ఎక్కువగా కనిపిస్తుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు అలాగే వర్షాలు పడి పంటచేలలో తేమ ఎక్కువ కాలం ఉన్నప్పుడు ఈ తెగుళ్ళు సోకే అవకాశం ఉంటుందని ఆరంభంలో ఆకులపై చిన్న, అసమాన్యమైన గోధు,గాఢ గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయి.తీవ్రంగా వచ్చినపుడు చిన్న మచ్చలు కలసి పెద్ద మచ్చలుగా మారి ఆకులు ఎండిపోవడానికి దారితీస్తాయి.తెగులు అనుకూల వాతావరణంలో ముందుగానే ఆకులు రాలిపోవడం జరుగుతుంది కావున తెగులు సోకిన మొక్కలకే కాకుండా వాటి చుట్టూ ఉన్న ఆరోగ్యవంతమైన మొక్కలకు కూడా ఈ మందు ద్రావణాన్ని మొక్క మొదలు భాగంలో స్ప్రేయర్ నాజిల్ తీసి పోయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ పెథాలజిస్ట్ డాక్టర్ వి. దివ్యరాణి,మండల వ్యవసాయ అధికారి ఏం.సహస్,వ్యవసాయ విస్తరణ అధికారులు నాగ స్వాతి,శ్రీలత,రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు ఆర్టీఐ చట్టం ఉపయోగపడుతుంది

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సుపరిపాలనను ప్రోత్సహించడానికి ఆర్టీఐ చట్టం ఉపయోగపడుతుందని ఎంపీడీవో శేషగిరి శర్మ అన్నారు. ఆర్టీఐ చట్టం ఏర్పడి 20 సంవత్సరాలైన సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజుల్లో సమాచారం అందించాలన్నారు. తెలుగు బాషలో ఒక పేపర్‌పై పది రూపాయల స్టాంప్ అతికించి వారు కోరిన సమాచారాన్ని రాసి సంబంధిత అధికారికి పబ్లిక్ ఇన్ఫర్‌మేషన్ అధికారికి పంపించాలన్నారు. సంబంధిత అధికారి 30రోజుల్లో సమాధానం సమర్పించాల్సి ఉంటుందని, అధికారి అందించిన సమాచారం సంతృప్తికరంగా లేకున్నా, తప్పుదారి పట్టించేదిగా ఉన్నా, అసత్యమని భావిస్తే మొదటి అప్పీలు అధికారికి దాఖలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాది హామి సిబ్బంది, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** మహ్మద్ ప్రవక్త పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ముస్లీంల మనోభావాలను గాయపరిచిన గోషామహాల్ ఎంఎల్‌ఏ రాజాసింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జమియత్ ఏ ఉలేమా ఆధ్వర్యంలో దేవరకొండ సిఐ వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద ముప్తి జావిద్ హుస్సేన్ మాట్లాడుతూ భారత దేశం శాంతికి చిహ్నం అని, మత సామరస్యానికి నిలయం అని పేర్కొన్నారు. రాజకీయ లబ్దికోసం మతచిచ్చుపెట్టి, తాత్కాలిక ప్రయోజనాలు పొందొచ్చుతప్పా అవి శాశ్వతంగా ఉండవన్నారు. మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలను బేషరత్తుగా ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఈద్గా కమిటి అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, ఇస్లామే ముఆశరా కమిటి అధ్యక్షులు ఖాజమైనోద్దిన్, ఇలియాస్‌పటేల్, అలీముద్దిన్, కమాల్, అతిఖ్, జాఫర్, సైఫ్, బాబా, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/ హాలియా:** సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజులు పురస్కరించుకొని బారాస నాయకులు హాలియాలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నివాసంలో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కేకులు కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అందజేశారు. పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే భగత్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచాలు కాల్చి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్, బిక్ష నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చెవ్వ నాసర్ రెడ్డి,నాగెండ్ల వెంకటరెడ్డి, కోటిరెడ్డి, నందా నాయక్, వనమాలు, ఆంజనేయులు, ఎల్లయ్య, గోపి, నాగరాజు, రవి ,జీవన్, రామంజి ,మహేష్ , స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగుల పట్ల సేవాభావం

**ప్రజాపక్షం/కోదాడ :** మానసిక వికలాంగుల సేవాశ్రమ నిర్వహకులు విద్యార్థుల పట్ల సేవాభావం కలిగి ఉండాలని కోదాడ సెకెండ్ ఎడిషినల్ సివిల్ జడ్జి సయ్యద్ జాకియాసుల్తానా అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధి అశోక్‌నగర్‌లోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల సేవాశ్రనమంలో మండల న్యాయసేవా అధికార సంస్థ వారు ఏర్పటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగ న్యాయవాది గట్ల నరసింహారావు తనతల్లిదండ్రులు లక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సంస్థకు వెయ్యి రుపాయలు అందిస్తానాని ఈ సంవత్సరానికి గాని వెయ్యి రుపాయలు అందించారు. కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యాక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో న్యాయవాదులు, సిబ్బంది, నిర్వహకులు, ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కెట్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం 01:30 నిమిషాలకు బ్రహ్మణవెల్లంల గ్రామంలో, 02:00 గంటలకు కొండపాక గూడెం గ్రామంలో, 02:30 నిమిషాలకు నెమ్మాని గ్రామంలో, 02:45 నిమిషాలకు జువ్విగూడెం గ్రామంలో,మధ్యాహ్నం 03:00 గంటలకు నక్కలపల్లి గ్రామంలో, 03:30 నిమిషాలకు బెండలపాడ్ గ్రామంలో,సాయంత్రం 04:00 గంటలకు పల్లెపహడ్ గ్రామంలో, 04:30 నిమిషాలకు అమ్మనబోల్ గ్రామంలో, 05 :00 గంటలకు బాజకుంట గ్రామంలో,05:30 నిమిషాలకు అక్కెనపల్లి గ్రామాలలో కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## మహాసభలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐద్వా నిరంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. మహిళలకు సమాన హక్కులు, విద్య, వైద్యం, అందించాలని రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా నేటికి మహిళల పట్ల సమాజం చిన్నచూపు చూస్తుందన్నారు. అనంతరం ఆలిండియా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర, జిల్లా నాయకురాలు మేకనబోయిన సైదమ్మ, విజయలక్ష్మి, షేక్ ఖాజాబీ, ఇందిరాల త్రివేణి, బచ్చలకూరి మంగమ్మ, యానాల సుశీల పాల్గొన్నారు.

## గ్రామసభలపై ప్రజా వేదిక

**ప్రజా పక్షం/మర్రిగూడ:**14వ విడత సామాజిక తనిఖీ గురించి డిఆర్‌పి, ఎస్‌ఆర్‌పిలు, గ్రామాలకు వెళ్లి గురువారం నుండి ఉపాధి హామీ పనులు తనిఖీ చేసి గ్రామసభలు ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగిన గ్రామసభలపై 16వ తేదీన మండల కార్యాలయంలో సమావేశ మందిరంలో ప్రజా వేదిక నిర్వహించబడుతుందని ఎంపిడిఓ సిజీ మున్నయ్య తెలిపారు.

# బిసిల రిజర్వేషన్లపై కోర్టు తీర్పు అన్యాయం












**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీలకు తీరని అన్యాయమేనని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కళ్లెం కృష్ణ అన్నారు. యాదగిరిగుట్టలో శుక్రవారం వైకుంఠ ద్వారం వద్ద ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో 9పై స్టే విధించడం బాధాకరమన్నారు. టాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పాకాల పాటి రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల నరసింహ, గుండ్లపల్లి మహేష్, క్రాంతి, సంపత్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలకు అందించాల్సిన రిజర్వేషన్లపై కోర్టు స్టే విధిండచం బీసీలకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని అన్నారు. బీసీలను బానిసలుగా చూస్తున్న వారి బరతం పడతామన్నారు. ఇకనైన బీసీలు మేల్కొని రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజు, చెక్క నాగేశ్వర్ రావు, గాదెగోని మహేష్‌గౌడ్, వినోద్, ఎర్రబెల్లి గంగాధర్, సురేష్‌యాదవ్, రమేష్, కుకడపు సురేష్, జయరాజ్, చిరంజీవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** 42 శాతం రిజర్వేషన్ల ఉత్కంఠ ఫలితంగా హైకోర్టు నాలుగు వారాలు స్టే విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉమ్మడి బిసి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి బహిరంగ సభలో బిసి డిక్లరేషన్ లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపిస్తే అమెదం చేయాకూండ కాలం గడుపుతున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 42 శాతం రిజర్వేషన్లు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్,వైద్యుల సత్యనారాయణ,నల్ల సోమ మల్లయ్య,గుండు వెంకటేశ్వర్లు, ఇంద్రయ్య, పుట్ట వెంకన్న గౌడ్, కారింగుల యాదగిరి,సింగం లక్ష్మీనారాయణ, శంకర్ ముదిరాజ్, మునాస ప్రసన్నకుమార్. అయితగోని జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం అని బిసి సంఘం నాయకుడు పడకంటి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా బిసిలకు సరైన పాలనా ప్రాతినిధ్యం లేకపోవడంతో బసి సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను కేటాయిస్తూ బిల్లును ఆమోదించి, గవర్నర్ రాష్ట్రపతి ఆమోదాల కోసం బిల్లును పంపితే బిల్లులు ఆమోదించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసిలకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో ఆమోందించిన బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా బిసిలను అన్యాయానికి గురిచేసిన పార్టీ బిజెపి అని అన్నారు.

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది రెడ్డి జాగృతి సంస్థ నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం సిగ్గుచేటని బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. బీసీలు అంత ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మేమేంతో మాకు అంత వాటాకై ఐక్యంగా ఉండకపోతే భవిష్యత్తులో బీసీలు వెనుకబడిపోతారని అన్నారు.రిజర్వేషన్ వ్యతిరేకులని గ్రామాలలో తిరగనీయకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు,యర్రబెల్లి దుర్గయ్య రజక,దోనేటి శేఖర్,గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్,భూపతి నరేష్ గౌడ్,జానపాటి రవి రజక తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులోస్టే వచ్చేది కాదు అని బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్ల జీవో పై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడానికి బీసీ సంక్షేమ సంఘం నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా బీసీ వ్యతిరేకల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిదమల్లికార్జున్, యువజన సంఘం కార్యదర్శి అనగంటి కృష్ణ, గుంటోజు వెంకటాచారి,ఈదులకంటి కైలాష్, మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, మాల్గ యాద య్య,బొడ్డు నాగరాజు, జిట్టగొని యాదయ్య పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/డిండి;** అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని శుక్రవారం డిండి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో డిండి పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని చెరుకుపల్లి గ్రామ శివారులో అశోక్ లేలాండ్ వాహనం టిఎస్ 05 యూఈ 6275 వాహనం అనుమానాస్పదంగా వస్తుండడంతో పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ఏడు బస్తాలలో 2.5 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

## పోషకాహారంతోనే రక్తహీనత దూరం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోపోషణ మాసము కార్యక్రమము. ఐసిడిఎస్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పోషణ మాసము కార్యక్రమము నిర్వహించారు. బాలికలకు పోషకాహారము,రక్తహీనత పై అవగాహన కల్పించారు.పోషక విలువలు ఉన్న ఆహారము తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని,పోషకాహారంతోనే రక్తహీనత దూరం అన్నారు.అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని,బాలికలకు బాల్యవివాహాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, శ్రీలత, అంగన్వాడి టీచర్ రమాదేవి, కేజీవీబీ ప్రిన్సిపాల్ జ్యోతి, జానకి, ఉపాధ్యాయ బృందం అందరూ బాలికలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన ఖరీఫ్ 2025/26 సీజన్‌కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతానికి జిల్లాలో 298 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపామని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసుకొని సోమవారంలోపు ప్రారంభించాలని, ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిఎస్ఓ మోహన్‌బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, డిసిఓ పద్మ, డిఏఓ శ్రీధర్‌రెడ్డి, ఏపిడి సురేష్, ఏడిఎం బెనర్జీ, ఏఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి



-అటెండెన్స్ ఆన్‌లైన్ ద్వారా నమోదు
-నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు
-వైద్య ఆరోగ్యశాఖపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిహెచ్‌సిలలో పనిచేసే సిబ్బంది అటెండెన్స్ ఆన్‌లైన్ చేసి వంద శాతం మానిటరింగ్ చేయాలన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులను పరిశీలిస్తే రెండవ ఎఎన్‌సి చెకప్ ప్రైవేటు ఆసుపత్రులో చేసుకున్నట్లు తేలిందని దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండవ ఏఎన్‌సి చెకప్, ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన కేసులు పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించాలన్నారు. గర్భిణీలకు చికిత్సలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేటు ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఆశాలు తమ పరిధిలో రెగ్యులర్‌గా ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణీ మహిళల వంద శాతం ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రిలో లేవని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలన్నారు. సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టాలన్నారు. ప్రతి పిహెచ్‌సి పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని టీకాలపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. ఎన్‌సిడి సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు ప్రతి పిహెచ్‌సిలో అందుబాటులో ఉంచాలన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు తగ్గాయని దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. టిబి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. పిహెచ్‌సి పరిధిలో సికిల్ సెల్ అనిమియా క్యారియర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.


# పెంచిన ఫీజులు ఉపసంహరించుకోవాలి




-విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి
-ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాకతీయ విశ్వ విద్యాలయం పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సంవత్సరం విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్థులపై భారం మోపితే ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఖమ్మం గిరి ప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ కాకతీయ విశ్వ విద్యాలయం పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో డిగ్రీ కోర్సులకు సంబంధించి ఈ ఏడాది మొదటి సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను భారీగా పెంచిందన్నారు. ఒక్కో విద్యార్థికి గతంలో రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 80లు ఉండగా ఇప్పుడు రూ. 1200లకు పెంచారని, రికగ్నేషన్ ఫీజు గతంలో రూ. 400 ఉండగా ఇప్పుడు రూ. 800లకు, ఐయుడిఎఫ్ ఫీజు గతంలో రూ. 60 ఉండగా ఇప్పుడు రూ. 300లకు, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఫీజు గతంలో రూ. 50 ఉండగా ఇప్పుడు రూ. 200లకు పెంచి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారన్నారు. ఒక పరీక్ష ఫీజు మాత్రమే గతంలో ఉన్న రూ. 750లను యథావిధిగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో ఒక్కో విద్యార్థి వివిధ రకాల ఫీజుల క్రింద రూ. 1340 చెల్లించారని ఇప్పుడు ఏకంగా అన్ని ఫీజులు కలిపి రూ. 3,250కు పెరిగిందన్నారు. దీని వల్ల ఒక్కో విద్యార్థిపై గతంలో కంటే సుమారు రెండువేల ఫీజు భారం అధికంగా పడుతుందన్నారు. పేద విద్యార్థులకు పెంచిన ఫీజులు భారమవుతాయని తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఆందోళన చేపడతామని రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ, వంశీ, మనోజ్, జిల్లా నాయకులు పవన్, గోపి, ఉపేందర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రెనాల్ట్ నిస్సాన్‌కు 65 మంది విద్యార్థులు ఎంపిక




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రముఖ అంతర్జాతీయ వాహన రంగ సంస్థ రెనాల్ట్ నిస్సాన్‌కు ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 65 మంది విద్యార్థులు ఎంపికైన ట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాల్లో గుండాల కృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజుల్లో మరింత ఆదరణ ఉంటుందన్నారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాల్లో వాహన రంగం ముందుందన్నా రు. ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥జి.ధాత్రి మాట్లాడుతూ రెనాల్ట్ నిస్సాన్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో తమ విద్యార్థులు ఎంపిక కావడం హర్షించ దగ్గ విషయమన్నారు. కేవలం సాఫ్ట్‌వేర్ రం గాల్లోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలన్నారు. ప్రోడక్షన్ ఇంజనీర్ ఉద్యోగాలకు జరిగిన ఎంపికలలో 136 మంది ఈసిఈ, 112 మంది ఈఈఈ విద్యార్థులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. వ్రాత పరీక్షలు, మౌఖిక ప రీక్షల అనంతరం తుది పరీక్షలో 65 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాయాలతో పాటు వార్షిక వేతనం మూడు లక్షలు ఉం టుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్, ఏఐ ఆధారిత ఎలక్ట్రికల్ రంగాలు ఆధునీక టెక్నాలజీని శాసిస్తున్నాయన్నారు. వాహనాల తయారీ, స్పేర్స్, బ్యాటరీలు అందించే రెనాల్ట్ నిస్సాన్ వంటి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయన్నారు. ఎంపికైన విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన టాలెంట్ ప్రో హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటీవ్స్ ఎం. ప్రకాష్ మణితో పాటు అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జే. రవీంద్రబాబు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో రైల్వే ఉద్యోగి మృతి



**ప్రజాపక్షం/ బోనకల్ :** అనుమానాస్పద స్థితిలో ఓ రైల్వే ఉద్యోగి మృతి చెందిన సంఘటన బోనకల్‌లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బోనకల్ రైల్వే హెడ్ క్వార్టర్స్ రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్న ఎస్కే ఖాదర్‌బాబు అనే వ్యక్తి అనుమానాస్పద స్థితి మృతి చెందాడు. గత రెండు రోజులుగా దుర్వాసన రావడంతో స్థానికులు పరిశీలించగా ఆయన మృతదేహం పురుగులు పట్టి కన్పించింది. వెంటనే సమాచారం అందుకున్న ఎస్సై పొదిలి వెంకన్న అక్కడికి చేరుకుని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టీచింగ్ పోస్టులకు దరఖాస్తులను సమర్పించాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 15లోపు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎండి ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టిజిటి ఇంగ్లీష్, నేలకొండపల్లి బాయ్స్ నందు జనరల్ జెఎల్ మ్యాథ్స్, మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు మ్యాథ్స్, కెమిస్ట్రీ, జువాలజీ పోస్టులు, వైరా గర్ల్స్ నందు పిజిటి ఇంగ్లీష్, ఖమ్మం గర్ల్స్ నందు ఫిజికల్ డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. జెఎల్, పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో పాటు బిఈడిలో 50 శాతం మార్కులు, టిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టు గ్రాడ్యుయేషన్, బిఈడిలో 50 శాతం మార్కులతో టెట్ తప్పనిసరి అన్నారు. మూడేళ్ల బోధనా అనుభవంతో పాటు ఖమ్మంజిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్, ఫోటో కాపీలు, ఇతర పత్రాలు సంబంధిత మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 15 సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని షార్ట్‌లిస్టు అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయన్నారు. నియామకాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు.

# డయల్ యువర్ డిఎంకు స్పందన

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి స్పందన లభించిందని ఖమ్మం డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం డిపో పరిధిలో నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పలువురు ప్రయాణికులు వారి సమస్యలు, సూచనలు అందించారని డిఎం తెలిపారు. ఖమ్మం నుండి బోనకల్‌కు పల్లెవెలుగు సర్వీసులను పెంచాలని, ఖమ్మం జక్కేపల్లి సర్వీస్ సమయాన్ని సవరించాలని ఖమ్మం నుండి కోదాడకు పల్లెవెలుగు ఛార్జీలను తగ్గించాలని, ఖమ్మం నుండి గాదెపాడుకు సర్వీస్ పెంచాలని ప్రయాణికులు కోరినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు చెప్పిన సమస్యలను, సూచనలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డిఎం శివప్రసాద్ తెలిపారు.

# 28 లోగా దరఖాస్తులు సమర్పించాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం నందు డిప్లొమా ఇన్ అనస్తీషియా టెక్నిషియన్ (30 సీట్లు), డిప్లొమా ఇన్ మెడికల్ ఈమెజింగ్ టెక్నిషియన్ (30 సీట్లు) రెండేళ్ల వ్యవధి గల కోర్సులో చేరుటకు అక్టోబర్ 28 లోపు దరఖాస్తులు సమర్పించాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ టి. శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపిసి చేసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపిసి ఇతర అర్హులైన అభ్యర్థులు తదుపరి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు https://tgpmb.telangana.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు పత్రాన్ని ప్రింట్ తీసి ధృవపత్రాలు జత చేసి ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం కార్యాలయంలో అక్టోబర్ 28 సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం వెబ్ సైట్ https://gmckhammam.org సందర్శించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎన్నికల హామీ ప్రకారమే 42 శాతం బిసి రిజర్వేషన్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఎన్నికల హామీల్లో భాగం గా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను క్యాబినెట్‌లో ఆమోదించి బిల్లు ప్రవేశపెట్టిందని బిసి సంఘాల నాయకులు, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌తోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారమే 42 శాతం బిసి రిజర్వేషన్ సాధించుకుంటామన్నారు. బిఆర్ఎస్, బిజెపి బిసి రిజర్వేషన్‌కు అడ్డుపడుతున్నాయని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నేతకు ఘన నివాళి




**ప్రజాపక్షం/బోనకల్ :** యూటిఎఫ్ పూర్వ అధ్యక్షులు నాగటి నారాయణ తృతీయ వర్ధంతి సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వారి స్వగ్రామం పెద్ద బీరవల్లి గ్రామంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటిఎఫ్ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పని చేసిన నాగటి నారాయణ ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలేని సేవ చేశారని, ఉపాధ్యాయ ఉద్యమానికి రథసారథిగా ఉపాధ్యాయులకు అనేక ప్రయోజనాలు సాధించి పెట్టారని, కడ వరకు తాను సమసమాజ స్థాపన నవ సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.